మంత్రి తుమ్మల పర్యటన

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

చుంచుపల్లి/కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 25: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కొత్తగూడెంలో పర్యటించారు. నందాతండా–వికలాంగుల కాలనీ బీటీ రోడ్డుకు ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావ్‌తో కలిసి ప్రారంభించారు. కొత్తగూడెంలో గ్రంథాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే కూనంనేని అధ్యక్షతన ఏర్పాటైన సభలో మంత్రి మాట్లాడుతూ.. అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగ్దల్‌పూర్ వరకు జాతీయ రహదారిని ఏర్పాటు చేశామన్నారు. మరో జాతీయ రహదారిని కొత్తగూడెం నుంచి ఇల్లెందు మీదుగా హైదరాబాద్‌కు త్వరలో అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖపై ఒత్తిడి తీసుకొస్తున్నామన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మానుకోటకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మానుకోటకు తరలిన శ్రేణులు

ఇల్లెందు, నవంబర్ 25: లగచర్ల బాధిత రైతులకు మద్దతుగా మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన మహాధర్నాకు ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. వీరిలో నాయకులు దిండిగాల రాజేందర్, సిలివేరి సత్యనారాయణ, దేవిసింగ్ నాయక్, అజ్మీరా బావుసింగ్, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, శారద, లక్ష్మి, పద్మ, జయరాం, పోశం, రాజేష్ తదితరులు ఉన్నారు.

టేకులపల్లి, నవంబర్ 25: మానుకోట సభకు మండలం నుంచి పార్టీ శ్రేణులు తరలి వెళ్లాయి. వీరిలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, నాయకులు లక్కినేని సురేందర్ రావు, బోడ బాలు, బానోత్ రామ, బానోత్ కిషన్, చీమల సత్యనారాయణ, కుమ్మరి కిరణ్, బాలకృష్ణ, మాలోత్ భీముడు తదితరులు ఉన్నారు.

బాక్సింగ్‌లో ముగ్గురికి వెండి పతకాలు

కొత్తగూడెం అర్బన్: పతకాలు సాధించిన బాక్సింగ్ క్రీడాకారులు

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 25: ఈ నెల 23న జరిగిన కాకతీయ యూనివర్సిటీ ఇంటర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ముగ్గురు విద్యార్థులు వెండి పతకాలు సాధించారు. పాల్వంచలోని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీకి చెందిన కె.శ్రీసాయి ఉదయ్– 51 నుంచి 54 కేజీల విభాగంలో, బి. హేమంత్‌కుమార్– 80 నుంచి 85 కేజీల విభాగంలో, భద్రాచలం డిగ్రీ కాలేజీకి చెందిన వి.వినయ్– 75 నుంచి 80 కేజీల విభాగంలో పతకాలు సాధించారు. వీరిని స్టేట్ బాక్సింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.ఎల్లయ్య, ఎస్‌బీఐ మేనేజర్ అర్జున్ అభినందించారు.

కుంగ్ ఫూ, కరాటేలో ఆరు బంగారు పతకాలు..

కొత్తగూడెం టౌన్, నవంబర్ 25: జాతీయ స్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో జిల్లాకు ఆరు బంగారు పతకాలు వచ్చాయి. వరంగల్ కాజీపేటలో ఆదివారం జరిగిన జాతీయ స్థాయి కుంగ్ ఫూ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో భద్రాద్రి కుంగ్ ఫూ–కరాటే అకాడమీకి చెందిన భానుకృష్ణ, ఎం.ఎ.సనా, జస్వంత్, ఎం.ఎ.అయాన్, హర్షిత్ కుమార్, ఆశ్రిత.. ఆరు బంగారు పతకాలు సాధించారు. వీరిని అకాడమీ ప్రధాన కార్యదర్శి–కోచ్ నిహారిక, సీనియర్ కరాటే మాస్టర్ కాశీహుస్సేన్ తదితరులు అభినందించారు.

పోలీసుల తనిఖీలు

టేకులపల్లి, నవంబర్ 25: మండలంలోని హన్మతండా, ముత్యాలంపాడు, మూడ్ తండా, లచ్చతండాలోని పాత నేరస్తులు, అనుమానితుల ఇండ్లు, పరిసర ప్రాంతాల్లో నార్కోటిక్ స్నిఫర్ డాగ్‌తో ఎస్సై పోగుల సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. గంజాయి కలిగి ఉన్నా, వినియోగించినా కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి** బ్రాంచ్ వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని 1). **శ్రీమతి కొయ్యల వెంకటలక్ష్మి, W/o. సత్తిబాబు, వయస్సు** : 53 సం||లు, వృత్తి : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 4–21, చిల్లగుంపు, పట్వారీగూడెం గ్రామం, దమ్మపేట మం||, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 2). **కొయ్యల సత్తిబాబు, S/o. భూషయ్య, వయస్సు** : 58 సం||లు, వృత్తి : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 4–21, చిల్లగుంపు, పట్వారీగూడెం గ్రామం, దమ్మపేట మం||, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 3). **కొయ్యల సాయిబాలాజీ, S/o. సత్తిబాబు, వయస్సు** : 20 సం||లు, వృత్తి : విద్యార్థి, **నివాసం** : ఇ.నెం. 4–21, చిల్లగుంపు, పట్వారీగూడెం గ్రామం, దమ్మపేట మం||, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు. **షెడ్యూలు ఆస్తి** : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం, సబ్ రిజిస్ట్రారు వారి ఇలాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, పార్కాలగండి గ్రామ పంచాయితీ పరిధిలో చేరిన పట్వారీగూడెం గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన పార్కాలగండి గ్రామము యందు గల పాత ఇ.నెం. F1–451 నకు సరియగు కొత్త ఇ.నెం. 1–45, అసెస్మెంట్ నెం.57 దాఖల R.C.C. బిల్డింగ్ & A.C.C. రేకుల కప్పుతో కూడిన ఇల్లు అందుకు అనుబంధమైన ఖాళీ స్థలంతో సహా గల దాని మొత్తం వైశాల్యం. 322.22 చ||గ||లు / 269.41 చ||మీ|| ఇందులో నిర్మాణమైన R.C.C. బిల్డింగ్ కట్టుబడి వైశాల్యం. 841.00 చ||అ||లు మరియు A.C.C. రేకుల కప్పుగల కట్టుబడి వైశాల్యం. 290.00 చ||అ||లు, **డాక్యుమెంట్ నెం : 4221/2024**, గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు** : నర్సరీ, **పడమర** : గ్రామ పంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : రాజని సామ్రాజ్యం గారి ఇల్లు, **దక్షిణం** : కొనకండ్ల అప్పన్న గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542ఠఠ

కమ్మ సేవాసమితి వన సమారాధన

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 25: కొత్తగూడెం కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం సోమవారం అధ్యక్షుడు బిక్కసాని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అతిథిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. జడ్పీ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి శ్రీనివాసరావు, కమ్మ వారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి కండెపనేని రత్నాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

భద్రాద్రిలో కార్తీక సందడి

గోదావరి తీరానికి పోటెత్తిన భక్తజనం

సాయంత్రం ప్రత్యేక హారతి ఇచ్చిన అర్చకులు

నది ఒడ్డున దీపాలు వెలిగిస్తున్న మహిళలు

గోదావరికి నదీహారతి చూపుతున్న అర్చకులు

భద్రాచలం, నవంబర్ 25 : కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో భద్రాచలంలోని పవిత్ర గోదావరి తీరాన భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజామునే భక్తులు గోదావరి తీరానికి చేరుకుని నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. నది ఒడ్డున కార్తీక దీపాలు వెలిగించడంతోపాటు గోదావరిలో కార్తీక దీపాలు వదిలి తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. అనంతరం సీతారామచంద్ర స్వామి అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి(శివాలయం) ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని స్వామివారికి మహ రుద్రాభిషేకం నిర్వహించారు. మహిళలు, భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆలయ ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం శివాలయం ఎదుట గోదావరి నదికి ప్రత్యేక హారతిని అర్చకులు చూపారు. కార్యక్రమంలో ఈఈ రవీంద్రనాథ్, ఏవో భవానీ కృష్ణ, ఏఈవో శ్రావణ్‌కుమార్, ఆలయ సూపరింటెండెంట్ సాయిబాబా, అర్చకులు పాల్గొన్నారు.

రూ.3.82లక్షల గంజాయి పట్టివేత

పోలీసుల అదుపులో నలుగురు

హోండా సిటీ కారు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం

నిందితులను చూపుతున్న సీఐ వినయ్‌కుమార్

బూర్గంపహాడ్, నవంబర్ 25: వాహన తనిఖీల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న 15.300 కిలోల గంజాయిని పట్టుకున్నామని పాల్వంచ సీఐ వినయ్ కుమార్ అన్నారు. సోమవారం బూర్గంపహాడ్ పోలీసుస్టేషన్‌లో ఆయన వివరాలను వెల్లడించారు. ఆదివారం సాయంత్రం ఎస్సై రాజేశ్ తన సిబ్బందితో సారపాక పల్లెప్రకృతి వనం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా హోండా సిటీ కారు అనుమానాస్పదంగా కనిపించడంతో కారును ఆపి తనిఖీ చేశారు. కారు డ్రైవర్‌తో పాటు మరో ముగ్గురు ఉండగా వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా కలిమెలకు చెందిన కారు డ్రైవర్, యజమాని శ్యామల్ సర్కార్‌తో పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రం మురేనాజౌర జిల్లా బలబంట్‌కపురకు చెందిన దీవన్‌సింగ్ కుస్వ, అదే జిల్లా రంఖ్ర గాల్వియర్‌కు చెందిన మున్నీ కుస్వ, అదేజిల్లా సికరౌడ గ్రామానికి చెందిన రాజిపాల్ కుస్వలు కారులో చింతూరు నుంచి గంజాయి ఖమ్మం అక్కడి నుంచి మధ్యప్రదేశ్‌కు తరలిస్తున్నామని చెప్పారని అన్నారు. కారులో 15,300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని గంజాయి రవాణాకు ఉపయోగించిన కారు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని ఆ నలుగురిని అదుపులోకి తీసుకుని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించనట్లు సీఐ పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.3,82,500 ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రాజేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత

అశ్వారావుపేట, నవంబర్ 25: గంజాయి తరలిస్తున్న ఇద్దరిని ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం పట్టుకున్నారు. మరో నిందితుడు పరారయ్యాడు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో విలేకరులకు సోమవారం సీఐ రాజశేఖర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాలు.. ఖమ్మం ముస్తాఫానగర్‌కు చెందిన ఉదయ్, గోపీచంద్, మరో వ్యక్తి కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరులో 10 కేజీల గంజాయిని కొన్నారు. ఆ గంజాయితో కూనవరం–వేలేరుపాడు మండలాల మధ్య గోదావరి నది దాటి రుద్రమకోటకు చేరుకున్నారు. అక్కడి నుంచి ద్విచక్ర వాహనాలపై అశ్వారావుపేట మీదుగా ఖమ్మం వెళ్తున్నారు. ఈ సమాచారం అందుకున్న అధికారులు మండలంలోని ఊట్లపల్లి సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. రెండు ద్విచక్ర వాహనాలపై వస్తున్న నిందితులు.. పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు వెంబడించి, ఇదరిని పట్టుకున్నారు. మరో వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని వదిలేసి పారిపోయాడు. ఇద్దరి నుంచి రూ.2.50 లక్షల విలువైన 10 కేజీల గంజాయిని, రెండు ద్విచక్ర వాహనాలను, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనపర్చుకున్నారు. నిందితులు ఉదయ్‌ని, గోపీపిచంద్‌ను అదుపులోకి తీసుకున్నారు. పారిపోయిన వ్యక్తి వివరాలను తెలుసుకుంటున్నామని, త్వరలోనే అతడిని పట్టుకుంటామని చెప్పారు. చింతూరులో కిలో గంజాయిని రూ.1,500కు కొన్నట్లుగా, ఖమ్మంలో రూ.25వేలకు విక్రయిస్తున్నట్లుగా నిందితులు తెలిపారని చెప్పారు. ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

పర్ణశాల, నవంబర్ 25: దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో మావోయిస్టు, వరద ప్రభావిత గ్రామస్తులకు సోమవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఓఎస్డీ సాయి మనోహర్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్‌రెడ్డి సూచనలతో దుమ్ముగూడెం మండలంలోని వరద ప్రభావిత గ్రామాలైన సున్నంబట్టి, కాశీనగరం గ్రామస్తులకు, ముల్కనపల్లి, మానగట్ట గద్దేమడెగు మావోయిస్టు ప్రభావిత గ్రామస్తులకు 141 బెటాలియన్, సీఆర్‌పీఎఫ్ అధికారుల సమక్షంలో నెస్ట్‌లే కంపెనీ, జేసీఐ స్వచ్ఛంద సంస్థల సహకారంతో 375 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.

బుగ్గ పంచాయతీలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

నినాదాలు చేస్తున్న కార్యకర్తలు

మణుగూరు టౌన్, నవంబర్ 25: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపుకోసం నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు కృషి చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ కుర్రి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలోని బుగ్గ పంచాయతీలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో గెలిచేందుకు ప్రజలను మోసం చేసేందుకు చూస్తుందని అన్నారు. కార్యక్రమంలో కుంట లక్ష్మణ్, ఆవుల నర్సింహారావు, తురక రాంకోటి, వేల్పుల సురేశ్, తాటి రామకృష్ణ, మల్లయ్య పాల్గొన్నారు.

1న మాలల సింహగర్జన బహిరంగ సభ

భద్రాచలం, నవంబర్ 25: హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించతలపెట్టిన మాలల సింహగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలంలో బూర్గంపహాడ్, అశ్వాపురం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం మండలాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండలంలో బహిరంగ సభకు వందలాదిగా మాలలను తరలించాలని, విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, అంబేద్కర్ అభిమానులు సభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 25: డిసెంబర్ 1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆయన సోమవారం అన్నపురెడ్డిపల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.

జిల్లా ఆర్చరీ జట్టు ఎంపిక

పాల్వంచ రూరల్, నవంబర్ 25: జిల్లా ఆర్చరీ జట్టును మండలంలోని కిన్నెరసాని స్పోర్ట్స్ స్కూల్‌లో సోమవారం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఎంపిక చేసింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ మండలాల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వీరికి ఆదివారం ఇండియన్ రౌండ్, రికర్వ్, కంపౌండ్ విభాగాల్లో పోటీలు జరిగాయి. ప్రతిభ చూపిన 22 మందిని ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు నిర్వాహకులు ఎంపిక చేశారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే టోర్నమెంట్‌లో ఈ జట్టు పాల్గొంటుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి పుట్టా శంకరయ్య, ఫిజికల్ డైరెక్టర్లు, కోచ్‌లు మారెప్ప, గణేష్, బొజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

పినపాక, నవంబర్ 25: మండలంలోని బయ్యారం గ్రామస్తులు కంది వెంకటసుబ్బారెడ్డి కుమారుడు కంది విశ్వభరత్ రెడ్డి అమెరికాలో స్థిరపడి సొంత ఊరిపై మమకారంతో ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందజేశారు. వెంకటసుబ్బారెడ్డి, సతీష్, నాగయ్య, వీరన్న పాల్గొన్నారు.

సర్వేలో తప్పులు లేకుండా నమోదు చేయాలి

పినపాక, నవంబర్ 25: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆపరేటర్లకు తహసీల్దార్ అద్దంకి నరేశ్ సూచించారు. సోమవారం పినపాక రైతు వేదికలో ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. ఎంపీడీవో రామకృష్ణ, డీటీ సమ్మయ్య పాల్గొన్నారు.

ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

ములకలపల్లి, నవంబర్ 25: పంటల సాగులో కాంప్లెక్స్ ఎరువుల వాడకాన్ని క్రమంగా తగ్గించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అరుణ్ బాబు సూచించారు. ములకలపల్లి మహిళా రైతుల సహకార సంఘం సమావేశం సోమవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది భూసార పరీక్షలు విధిగా చేయించుకోవాలన్నారు.

అగ్ని ప్రమాద కుటుంబానికి పరామర్శ

టేకులపల్లి, నవంబర్ 25: మండలంలోని గంగారం గ్రామంలో అగ్ని ప్రమాద బాధితుడైన జోగ ముత్తయ్య కుటుంబాన్ని ఆర్ఐ సౌజన్య సోమవారం పరామర్శించి, తక్షణ సాయం అందించారు.

మహిళ ఆత్మహత్య

పాల్వంచ రూరల్, నవంబర్ 25: అనారోగ్య సమస్యలతో తట్టుకోలేని మహిళ ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని మందెరికలపాడుకు చెందిన వ్యవసాయ కూలీ కాటి సాంబలక్ష్మి(43), రెండేళ్ల నుంచి కడుపు నొప్పి, థైరాయిడ్ సమస్యలతో బాధపడుతున్నది. ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో జీవితంపై విరక్తితో ఆమె ఆదివారం గడ్డి మందు తాగింది. భర్త నర్సింహారావు పాల్వంచ ఆసుపత్రికి తరలించాడు. అక్కడి నుంచి సోమవారం ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది. భర్త ఫిర్యాదుతో కేసును ఎస్సై సురేష్ దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయవాది మృతికి బార్ సంతాపం

మణుగూరు టౌన్, నవంబర్ 25: మణుగూరుకు చెందిన న్యాయవాది సత్యనారాయణశాస్త్రి సోమవారం మృతిచెందారు. న్యాయవాది మృతిపట్ల మణుగూరు కోర్టులో సోమవారం సంతాపం సభ జరిపారు. తెలిపారు. జడ్జి సూరి రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆయన ఆత్మశాంతి కోసం మౌనం పాటించారు.

రోడ్డుప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

చర్ల, నవంబరు 25: మండలంలోని దేవరపల్లి, గోగుబాక గ్రామాల మధ్య ప్రధాన రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. దేవరపల్లి గ్రామానికి చెందిన తెల్లం సమ్మయ్య ద్విచక్రవాహనంపై భద్రాచలం నుంచి దేవరపల్లికి వస్తుండగా చర్ల నుంచి భద్రాచలం వైపు వెళ్తున్న కారు గోగుబాక సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో సమ్మయ్య తీవ్రంగా గాయపడగా, నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడినవారిని భద్రాచలం ఏరియా అసుపత్రికి తరలించారు.

ఉత్తమ వ్యాపారవేత్తగా హరిబాబు

పాల్వంచ, నవంబర్ 25: నాగర్‌కర్నూలు జిల్లాలో జరిగిన స్వేరో ఏడవ జాతీయ కన్వెన్షన్‌లో పాల్వంచ పట్టణానికి చెందిన ఏరో సంస్థల అధినేత తాళ్లూరి హరిబాబు ఉత్తమ వ్యాపారవేత్త అవార్డు అందుకున్నారు. హరిబాబుకు ఉత్తమ వ్యాపారవేత్త పురస్కారాన్ని సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అందజేసి సన్మానించారు.

పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

పాల్వంచ, నవంబర్ 25: పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని, పట్టణంలో రద్దు చేసిన రిజిస్ట్రేషన్లను పునరుద్ధరించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశంలో ఆయన మాట్లాడారు. జెట్టి ఆనందరావు, సాయి, రంజిత్, రవిశంకర్, మురళి పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీలకు జీవన భృతి ఇవ్వాలి

దమ్మపేట, నవంబర్ 25: వ్యవసాయ కూలీలకు జీవన భృతిగా ఏడాదికి రూ.12వేలు ఇస్తామంటూ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, సీపీఐ–ఎంఎల్ (మాస్‌లైన్) డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. దమ్మపేట మార్కెట్ యార్డులో సోమవారం వ్యవసాయ కూలీల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు.

చంద్రుగొండ ఎస్సైగా శివరామకృష్ణ

చంద్రుగొండ, నవంబర్ 25: చంద్రుగొండ ఎస్సైగా శివరామకృష్ణ సోమవారం విధుల్లో చేరారు. ఇక్కడి ఎస్సై గంజి స్వప్న, డ్యూటీ మీట్‌లో భాగంగా ఝార్ఖండ్ వెళ్తున్నారు. ఆమె స్థానంలో, అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ నుంచి ఎస్సై–2 శివరామకృష్ణ బదిలీపై చంద్రుగొండకు వచ్చారు.

టీచర్ ఓట్లపై అభ్యంతరాల స్వీకరణ

అశ్వారావుపేట, నవంబర్ 25: టీచర్ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు తహసీల్దార్ పి.కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో 49 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. జాబితాలో అనర్హులు ఉన్నా, అర్హుల పేర్లు లేకపోయినా తెలపాలని కోరారు. పేరు లేని వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

కోడి పందేల స్థావరంపై దాడి

అశ్వారావుపేట, నవంబర్ 25: మండలంలోని వడ్డె రంగాపురం సమీపంలో కోడి పందేల స్థావరంపై ఎస్సై యయాతి రాజు, సిబ్బంది కలిసి సోమవారం దాడి చేశారు. ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.3,000, ఒక కోడి పుంజు స్వాధీనపర్చుకున్నారు. 10 మందికి పైగా జూదరులు పరారయ్యారు. అరెస్ట్ చేసిన జూదరులపై ఎస్సై కేసు నమోదు చేశారు.

4న జరిగే ఎన్ఏఎస్‌ను విజయవంతం చేయాలి

భద్రాచలం, నవంబర్ 25: డిసెంబర్ 4న రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న రాష్ట్రీయ సర్వేక్షన్–2024 నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్)ను విజయవంతం చేయాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం భద్రాచలంలో జరిగిన శిక్షణలో ఎంఈవో తోటమళ్ల రమతో కలిసి మాట్లాడారు. రాష్ట్రీయ సర్వేక్షన్ 2024లో భాగంగా ఎన్నిక చేసిన ఛాత్రోపాధ్యాయులకు స్థానిక ఉపాధ్యాయ విద్యా కళాశాలల్లో జరిగిన శిక్షణలో సూచనలు చేశారు.

పోలీస్ అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

అధికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ

కొత్తగూడెం క్రైం/భద్రాచలం, నవంబర్ 25: గంజాయి కేసుని ఛేదించడంతో పాటు, నిందుతులకు శిక్ష పడేలా చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు అభినందించారు. భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణా కేసులో ఇద్దరు నేరస్తులకు పదేళ్ల శిక్ష పడింది. వీరిని పట్టుకోవడంతోపాటు శిక్ష పడేలా చేసిన అప్పటి భద్రాచలం సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సై శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్‌లను డీజీపీ డాక్టర్ జితేందర్ ఇటీవల అభినందించి, రివార్డు అందజేశారు. ఈ సందర్భంగా, వారిని ఎస్పీ రోహిత్ రాజు సోమవారం తన కార్యాలయంలో అభినందించి సత్కరించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని ఎస్పీ అన్నారు. డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, పోలీస్ పీఆర్‌వో దాములూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

భద్రాచలం, నవంబర్ 25: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని

పాల్వంచ రూరల్, నవంబర్ 25: మండలంలోని సంగంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభించారు. డీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, డీసీవో ఖుర్షీద్, తహసీల్దార్ వివేక్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, ఎంపీవో నారాయణ, వ్యవసాయ శాఖ అధికారి శంభోశంకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామికవాడను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే పాయం

సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, నవంబర్ 25: మండలంలోని సారపాకను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం సారపాక బొగ్గుసూరు ఏరియా, గాంధీనగర్ ఎస్టీ కాలనీ, భాస్కర్‌నగర్, అట్టల ఫ్యాక్టరీ, పాలకేంద్రం ఏరియాల్లో రూ.68లక్షలతో నిర్మించిన 11 సీసీ రోడ్లను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, పీఆర్ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ చారి, ఈవో మహేశ్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

అశ్వాపురం, నవంబర్ 25: మండలంలో రూ.80లక్షల అంచనా వ్యయంతో రామచంద్రాపురం, మల్లెలమడుగు గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. అనంతరం రామచంద్రాపురం గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ స్వర్ణ, ఇంజినీరింగ్ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

పునీతులు, పౌలు పేతురు ఆలయ వారికోత్సవం

ఆళ్లపల్లి, నవంబర్ 25: స్థానిక ఆర్‌సీఎం పునీతులు పౌలు, పేతూరు ఆలయ 23వ వార్సికోత్సవ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆళ్లపల్లి విచరణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అధ్యక్షతన జరిగిన మహోత్సవంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని విచారణ గురువులు ఫ్రాన్సిస్, శౌరయ్యలు, జోజప్ప, మ్యారియో, వినయ్, బాల అనిల్, జే ఆనంద్, ప్రేమ్ జయరాజు, ఆగస్టిన్, ప్రభాకర్, సుధాకర్ తదితరులు పాల్గొని సందేశం ఇచ్చారు. అనంతరం ఫాదర్ కూరపాటి యాకోబు, గురువులకు సన్మానించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం

దుమ్ముగూడెం, నవంబర్ 25: మండలంలోని మహాదేవపురంలో జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో జీసీసీ డీఎం, బ్రాంచి అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారి అశోక్‌కుమార్, ఆర్ఐలు నర్సింహారావు, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

వన్యప్రాణి సంరక్షణపై శ్రద్ధ చూపాలి

పాల్వంచ రూరల్, నవంబర్ 25: అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైల్డ్ లైఫ్ ఎఫ్‌డీవో బి.బాబు అన్నారు. స్థానిక వైల్డ్ లైఫ్ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వైల్డ్ లైఫ్ సరిహద్దుల వెంట గస్తీ నిర్వహించి అడవులను, వన్య ప్రాణులను రక్షించాలని అనన్నారు. అడవుల ప్రాముఖ్యతపై సరిహద్దు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రేంజ్ అధికారులు కనకమ్మ, కిరణ్‌కుమార్, కవిత, శ్రీనివాస్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరావు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 25: మండలంలోని దురదపాడు పంచాయతీ పాలగుంపు గ్రామంలో గిరిజనులకు దుప్పట్లను బీఆర్ఎస్ నాయకుడు బిర్రం వెంకటేశ్వరరావు సోమవారం పంపిణీ చేశారు. నాయకులు పండా రాజులు, కాకా సత్యనారాయణ, సున్నం వెంకటేశ్వర్లు, గొంది కృష్ణ, కాక మధు, కిరణ్ పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

టేకులపల్లి, నవంబర్ 25: సేవాలాల్ సేన ప్రజారగ్ జోశ్ యాత్ర కరపత్రాన్ని సొసైటీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు లక్కినేని సురేందర్ రావు ఆవిష్కరించారు. బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ధరావత్ సురేష్ నాయక్, వరప్రసాద్, బాలు, కిషన్ నాయక్, రామానాయక్, అప్పారావు పాల్గొన్నారు.

మోతే వీరభద్రుడికి బీఆర్ఎస్ నాయకుల పూజలు

బూర్గంపహాడ్, నవంబర్ 25: మండలంలోని మోతే పట్టీనగర్ గ్రామంలో నదీ తీరంలో కొలువైన శ్రీవీరభద్రస్వామి ఆలయాన్ని బూర్గంపహాడ్ సొసైటీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ సతీసమేతంగా సోమవారం దర్శించుకున్నారు. కార్తీకమాసంలో చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వసంతరావు, సీతారామరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.